క్లుప్తంగా

కేయూ దూరవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు గడువు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని దూరవిద్య కేంద్రంలోని డిగ్రీ, పీజీ ,డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు 2024–25లో సెప్టెంబర్ 30 వరకు అర్హులైన అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్ ఆచార్య రాంచంద్రం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత ఎస్‌డీఎల్‌సీ వెబ్‌సైట్‌లో చూడాలని పేర్కొన్నారు.

ఆర్థికసాయం

కాజీపేట అర్బన్ : నగరంలోని 31వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాల్‌నగర్ జ్యోతిరావు పూలే ఫేజ్–1లో నివాసం ఉంటున్న తాపీమేస్త్రీ గురువయ్య ఇంట్లో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇంట్లోని వస్తువులు మంటల్లో దగ్ధమయాయి. స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయన వెంట యాకన్న, తిరుపతి, లింగయ్య,రాజయ్య, రేణుక ఉన్నారు.

దీక్షలు స్వీకరించిన భక్తులు

కాజీపేట: కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూలగణపతి దివ్య క్షేత్రంలో శనివారం పలువురు భక్తులు గణపతి దీక్షలు స్వీకరించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలలకు పూజలు చేసి స్వాములకు మాలధారణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు శర్మ, ఆలయ మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్, సుధీర్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

హసన్‌పర్తి : యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి పిలుపునిచ్చారు. మండలం అన్నాసాగరంలోని సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ వ్యసనం జీవితాన్ని నాశనం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేందర్ రెడ్డి, కార్యక్రమం కో–ఆర్డినేటర్ శివకుమార్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

బెటాలియన్ భూమిని కేయూకు అప్పగించాలి



కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలోని సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌ను ఎత్తివేస్తున్నారని తిరిగి ఆ భూమిని యూనివర్సిటీకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.తిరుపతి మాదిగ, ఇతర బాధ్యులు శనివారం కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. యూనివర్సిటీ భూమిలోనే ఉన్న సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ క్యాంపు కేంద్ర ప్రభుత్వం ఇక్కడి నుంచి ఎత్తివేస్తుందన్నారు. ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మందభాస్కర్, కేయూ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాద్,అజయ్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులపై చర్య తీసుకోవాలి

హన్మకొండ: గురుకుల పాఠశాలలో బాలికలను బూతులు తిడుతున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. శంషాబాద్ మండలం పాలమాకుల గురుకుల పాఠశాలలో బాలికలను కులం పేరుతో బూతులు తిడుతూ నాణ్యమైన ఆహారం అందించకుండా నిర్లక్ష్యం, వివక్ష పాటిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. విద్యాలయాల్లో కనీస వసతులను కల్పించాలన్నారు.

కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రమణ



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎన్. రమణనను నియమిస్తూ రిజిస్ట్రార్ పి. మల్లారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశా రు. రమణ ప్రస్తుతం కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్నారు. సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ విభాగం అధిపతిగా ఉన్నారు. ప్రస్తుతం ఆ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్‌నుంచి రమణ బాధ్యతలు స్వీకరించారు.

కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా భిక్షాలు..

కాకతీయ యూనివర్సిటీలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె. భిక్షాలను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. భిక్షాలు ప్రస్తుతం కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్నారు. ఈసీఈ విభాగం అధిపతిగా ఉన్నారు. భిక్షాలు మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రస్తుత ప్రిన్సిపాల్ మహేందర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.

4న విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా

- తెలంగాణ విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగ జేఏసీ ప్రతినిధి నీలారపు రాజేందర్



మహాధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నాయకులు

హన్మకొండ: విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సెప్టెంబర్ 4న హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధ ఎదుట తెలంగాణ విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని ఆ జేఏసీ ప్రతినిధులు, విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్పీడీసీఎల్ కార్యదర్శి నీలారపు రాజేందర్, విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కళాధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ గెస్ట్‌హౌస్ ఆవరణలో చలో విద్యుత్ సౌధ మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో కండీషన్లతో కల్పిస్తున్న పదోన్నతులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా జ్యుడీషియల్ కమిషన్‌తో విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదోన్నతులు, నియామకాలు సర్వీస్ రెగ్యులేషన్ 26(ఎ) పార్ట్–2, తెలంగాణ స్టేట్ సబ్ ఆర్డినేట్ రూల్స్ 339(బీ), 36(1), హైకోర్టు ఉత్తర్వుల మేరకు జరపాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్పీడీసీఎల్ అధ్యక్షుడు నాగెల్లి సదానందం, బీసీ, ఓసీ సంక్షేమ సంఘాల బాధ్యులు. తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి



మాట్లాడుతున్న డీఐఈఓ శ్రీధర్‌సుమన్

వరంగల్: విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి కృషి చేయాలని వరంగల్ జిల్లా ఇంటర్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. వరంగల్‌లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలను శనివారం ఆయన తనిఖీ చేశారు. కార్పొరేట్, రెసిడెన్షియల్ కళాశాలల్లో ఇంటర్ సిలబస్‌తోపాటు ఐఐటీ, ఎప్‌సెట్, నీట్ తదితర పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. అన్ని విద్యాసంస్థల మాదిరిగానే ప్రైవేట్ కళాశాలల్లో సైతం ప్రత్యేక నైపుణ్య శిక్షణకు అధ్యాపకులను నియమించి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని చెప్పారు. వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించాలని ప్రిన్సిపాళ్లకు సూచించారు. కళాశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకోసం యాజమాన్యాలు కృషిచేయాలని పేర్కొన్నారు. కళాశాలల్లో విద్యార్థుల సదుపాయాలను పరిశీలించి విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలన్నారు.

ఎఫ్‌టీఎల్ నుంచి తొలగించాలి

వరంగల్ అర్బన్: వరంగల్ హంటర్ రోడ్ భద్రకాళి బండ్ ట్యాంక్ ఏరియాను ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి అభివృద్ధి సమితి అధ్యక్షుడు మర్రి రవీందర్, ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్‌లో నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2018 జీఓ 81 ద్వారా ఏల్పీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భద్రకాళి ఫోర్ సోర్ బండ్ 30 మీటర్స్ బఫర్ జోన్ ఫిక్స్ చేయాలని సూచనలిచ్చినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వేం నరేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి విషయాన్ని వెల్లడించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన వారిలో ప్రతినిధులు కన్నోజు జలంధర్, వలబోజు శ్రీనాథ్ బాబు, శ్రీపతి శ్రీహరిగౌడ్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు

హసన్‌పర్తి: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు అన్నారు. 65వ డివిజన్ ఎల్లాపురంలో బొడ్రాయి 10వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలన్నారు. ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, దేవస్థాన ధర్మకర్త వెంకటస్వామి, సునీల్ పాల్గొన్నారు.

ఆస్పత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలి

- కరెంట్ కోతతో నిలిచిపోయిన వైద్యసేవలు
- సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల డిమాండ్

కాశిబుగ్గ : వరంగల్ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాలలో జనరేటర్ ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తీరాల యుగేంధర్, మార్క రవీందర్, వర్ధెల్లి మల్లారావు డిమాండ్ చేశారు. శనివారం వారు వైద్యనిమిత్తం ఆస్పత్రికి వెళ్లగా కరెంట్ కోతతో వైద్యసేవలు నిలిచి అంధకారం నెలకొందని తెలిపారు. కరెంట్ లేకపోవడంతో ఓపీ రిజిస్ట్రేషన్, మందుల పంపిణీ నిలిపివేశారని వారు పేర్కొన్నారు. ఇన్ పేషెంట్లకు కూడా కరెంటు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై హాస్పిటల్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా ఆస్పత్రిలో జనరేటర్ లేదని దాంతో కరెంట్ పోయినప్పుడు కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారన్నారు. దాంతో వారు హైదరాబాద్‌లోని ఆయుష్ అడిషనల్ కమిషనర్‌ను ఫోన్‌లో సంప్రదించగా విద్యుత్ అంతరాయంతో వైద్య సేవలు నిలిచిపోవడం బాధాకరమన్నారు. జనరేటర్ ఏర్పాటు చేసేవిధంగా ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సూచించారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అదే కాకుండా హస్పిటల్‌లో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆయుర్వేద ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఉద్యోగ విరమణ సహజం

- నగర మేయర్ గుండు సుధారాణి



సుదర్శన్ దంపతులను సత్కరిస్తున్న బల్దియా మేయర్ గుండు సుధారాణి

వరంగల్ అర్బన్ : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం పదవీ విరమణ పొందుతున్న రెవెన్యూ అధికారి సుదర్శన్‌కు బల్దియా జేఏసీ ఆధ్వర్యంలో కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మేయర్ హాజరై ఆర్ఓ దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, సీఎంహెచ్ఓ రాజేష్, హెచ్ఓ రమేశ్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కష్టారెడ్డి, ప్రసన్నరాణి, జేఏసీ అధ్యక్షుడు గౌరీ శంకర్, ప్రతినిధులు ధర్మరాజు, రాజారపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవ చేయాలి

కాజీపేట రూరల్ : ఉద్యోగ విరమణ అయిన వారు సామాజిక సేవ చేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. రైల్వేశాఖలో వివిధ డిపార్ట్‌మెంట్‌ల్లో 38 ఏళ్ల పాటు ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ పొందిన కె.సుధాకర్‌రెడ్డిని శనివారం వినయ్‌భాస్కర్ అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డిని రైల్వే నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎలక్ట్రిక్ లోకోషెడ్ సీనియర్ డీఈఈ ప్రశాంత్ కృష్ణసాయి, డీఈ అభయ్ మిశ్రా, కాజీపేట రైల్వే మాజీ సీసీఎస్ డైరెక్టర్ డి.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అంకితభావం ఉన్న ఆచార్యులు బ్రహ్మేశ్వరీ



కేయూ క్యాంపస్: అంకితభావం ఉన్న ఆచార్యులు బ్రహ్మేశ్వరి అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి అన్నారు. యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగం సెమినార్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన బ్రహ్మేశ్వరి సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీనియర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారని అధ్యాపకుల నియామకాలు లేకపోవటంతో పరిశోధనలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. సమావేశంలో కెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ సవితాజ్యోత్స్న, క్యాంపస్ ప్రిన్సిపాల్ సురేష్‌లాల్, సైన్స్‌విభాగాల డీన్ ఆచార్య జిహనుమంతు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు సన్మానం

హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కెమిస్ట్రీ విభాగంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఉషారాణిని శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి, అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేశ్, కరుణాకర్‌రావు, మంద శ్రీనివాస్, శ్రీధర్‌కుమార్ లోథ్, చిర్ర రాజు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి

కేయూ క్యాంపస్ : విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. శనివారం యూనివర్సిటీలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫస్టియర్ విద్యార్థినులకు పరిపాలనా భవనంలోని సెనేట్‌హాల్‌లో నిర్వహించిన ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కళాశాల అకడమిక్ పరంగా చాలా ముందుందన్నారు.

నేడు పెన్షన్ విద్రోహ దినాన్ని పాటించాలి



హన్మకొండ అర్బన్: నల్లబ్యాడ్జీలు ధరించి ఆదివారం పెన్షన్ విద్రోహ దినాన్ని పాటించాలని, పెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలో జేఏసీ నిరసన ప్రదర్శనలు చేపట్టాలని జేఏసీ నాయకులు తీర్మానించారు. హనుమకొండ కలెక్టరేట్ టీజీఓఎస్ భవనంలో శనివారం రాత్రి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, లెక్చరర్, పెన్షనర్ల, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాలు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సంఘాల బాధ్యులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్ మోహన్‌రావు, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ఆకవరం శ్రీనివాస్ కుమార్, పీఆర్టీయూ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



కాజీపేట రూరల్ : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ రాష్ట్రంలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. కాజీపేట ఫాతిమానగర్ బాల వికాస సెంటర్‌లో శనివారం మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు మైసా ఉపేందర్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన మాదిగ ప్రజా ప్రతినిధులు, మేధావులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ ఎం.సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ నోటిఫికేషన్లలో మాదిగలకు అన్యాయం జరుగకుండా వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని ఉద్యోగ, విద్యా, రాజకీయాల్లో 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి టీఎ మ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, నాయకులు జనగాం నర్సింగ్, గో వింద్ నవీన్ కుమార్, వీరస్వామి, శ్రీనివాస్, మధు, అమృతరావు, రంజిత్, పరంజ్యోతి పాల్గొన్నారు.

వినాయక మందిరంలో కేంద్రమంత్రి ప్రత్యేక పూజలు



శివలింగాన్ని దర్శించుకుంటున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డు పెట్రోల్‌బంక్ జంక్షన్‌లోని శివ వినాయక మందిరంలో ఇటీవల ప్రతిష్ఠించిన శివ, వినాయక, నందీశ్వరులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ప్రతిష్ఠాపన కమిటీ ప్రధాన కార్యదర్శి చెన్నూరు దేవేందర్‌లతో కలిసి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందుగా వేదపండితులు పోలోజు భాస్కరాచార్యుల బృందం కేంద్ర మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం 18.1 అడుగులు ఎత్తైన శ్రీఅభయాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నేత కుసుమ సతీష్, మల్లాడి తిరుపతిరెడ్డి, బన్న ప్రభాకర్, రఘునాథరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు మంతిని చక్రధారి, బండి నాగరాజు, నీవస్ పాల్గొన్నారు.

యూనిక్ పోల్ నంబరింగ్ వేగిరం చేయండి

- ఎస్ఈలు వెంకటరమణ, మధుసూదన్ రావు
- అధికారులతో సమీక్ష

హన్మకొండ: విద్యుత్ స్తంభాలపై వేసుకునే కేబుళ్లు క్రమ పద్ధతిలో వేసుకునేలా చర్యలు తీసుకోవాలని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ ఎస్ఈ కె.వెంకటరమణ, వరంగల్ ఎస్ఈ మధుసూదన్ రావు విద్యుత్ అధికారులు, ఉద్యోగులను ఆదేశించారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధి అధికారులతో, హనుమకొండ పెద్దమ్మగడ్డలోని ఎన్పీడీసీఎల్ వరంగల్ సర్కిల్ కార్యాలయంలో వరంగల్ సర్కిల్ పరిధిలోని అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఈలు మాట్లాడుతూ.. కేబుల్ ఆపరేటర్లు, బ్రాడ్ బ్యాండ్ ఆపరేటర్లకు అవసరమైన సూచనలు చేయాలన్నారు. బ్రేక్‌డౌన్ సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా కేబుళ్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం.. పోల్ రెంటల్ చార్జీలు వసూలు చేయాలని ఆదేశించారు. డాటా బేస్ సమాచారం మేరకు ఫెయిల్ అయ్యే డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి లోపాలు సవరించి అవి కాలిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యూనిక్ పోల్ నంబరింగ్ ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17వ నుంచి నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో అర్హత ఉండి గృహ జ్యోతి లబ్ధి పొందని వినియోగదారులు దరఖాస్తు చేసుకునేలా అవగా హన కల్పించాలని సూచించారు. మీటర్లు లేని వినియోగదారులకు 500 వాట్స్ ఓల్టేజీకి తక్కువ ఉంటే.. 500 వాట్ల వరకు చార్జీలు చెల్లించి కొత్త కనెక్షన్ తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



హన్మకొండ అర్బన్ : కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు



వరంగల్: అదనపు కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐకేఎస్ నాయకులు

హన్మకొండ అర్బన్/వరంగల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట శనివారం సీపీఐ ఎంఎల్– మాస్‌లైన్ (ప్రజాపంథా) పార్టీ అనుబంధ అఖిల భా రత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటరెడ్డికి, వరంగల్ జాయింట్ కలెక్టర్ జి.సంధ్యారాణి రైతుసంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ తక్షణమే గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహించి, బ్యాంకు రుణం తీసుకున్న ప్రతి పేద రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మైదం పాణి, అర్షం సుధాకర్, జి.రవి, దార లింగన్న, మోతే వీరారెడ్డి, లక్క సారంగపాణి, దిడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలో 'సంతాన ప్రాప్తిరస్తు' షూటింగ్



రుద్రేశ్వరస్వామి సన్నిధిలో సంతాన ప్రాప్తిరస్తు చిత్ర బృందం

హన్మకొండ కల్చరల్ : శ్రీరుద్రేశ్వరస్వామి వారి వేయిస్తంభాల దేవాలయంలో శనివారం సంతాన ప్రాప్తిరస్తు సినిమా షూటింగ్ జరిగింది. ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో హీరో విక్రాంత్, హీరోయిన్ చాందిని చౌదరి, దర్శకుడు సంజీవ్, నిర్మాత శ్రీధర్‌రెడ్డి తదితరులు ముందుగా రుద్రేశ్వర స్వామికి పూజలు నిర్వహించి షూ టింగ్ ప్రారంభించారు. ప్రేమతో ముడిపడిన ఈ సినిమా దేవాలయం ప్రాంగణంలో చిత్రీకరించడం జరిగిందని నిర్మాత తెలిపారు. గతంలో వర్షం, సో గ్గాడుతో పాటు 25 సినిమాలు ఆలయంలో చిత్రీకరించడం జరిగిందని గంగు ఉపేంద్ర శర్మ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ప్రారంభమైన గణపతి బ్రహ్మోత్సవాలు

కాజీపేట : పట్టణంలోని విష్ణుపురిలో కొలువుదీరిన స్వయంభూ శ్రీశ్వేతార్క మూలగణపతి దివ్య క్షేత్రంలో శనివారం వినాయక చవితి బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలు, గంగోదకంతో ఆలయాన్ని శుద్ధి, సంప్రోక్షణం చేశారు. 16 రోజుల పాటు సాగే ఉత్సవాలను కార్పొరేటర్ రవీందర్ యాదవ్, రమ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సాయంత్రం శ్రీలలితా విష్ణుసహస్ర నామాపారాయణం, మూలమంత్రసహిత గణపతి ఉపనిషద్ పారాయణాలు నిర్వహించారు. శ్వేతార్కుడిని పట్టు వస్త్రాలతో అలంకరించారు.

రంగనాథస్వామి ఆలయంలో సీఐ పూజలు

కాశిబుగ్గ : స్థానిక రంగనాథస్వామి దేవాలయంలో ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ ఆఖరి శనివారం పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. పూజలకు ముఖ్య అతిథిగా సీఐ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం సీఐని కమిటీ సభ్యులు సన్మానించారు.

సీతారామచంద్ర ఆలయంలో..

ఖిలా వరంగల్ : శ్రావణమాసం శని త్రయోదశి సందర్భంగా శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో సీతారామచంద్రస్వామికి తులసీ పూజ జరిపించారు. ఆలయ అర్చకులు వెంకటేశ్వరాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రుణమాఫీపై ఇప్పుడే చెప్పలేను

హసన్‌పర్తి : పెగడపల్లి సొసైటీ పరిధిలోని రైతులకు రుణ ఫీపై ఇప్పుడే చెప్పలేనని మండల వ్యవసాయాధికారిణి అనురాధ అన్నారు. వివిధ కారణాలతో రుణమాఫీ జరగని రైతుల కోసం కుటుంబ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సొసైటీ పరిధిలో సుమారు 1012 మంది రైతులు ఉండగా ఒక్కరికే రుణ మాఫీ జరిగిందన్నారు. మిగతా వారికి ఎందుకు జరగలేదని రైతులు ప్రశ్నించారు.

ఆడిట్ నివేదిక వచ్చాకే..

ఆడిట్ నివేదిక వచ్చాకే క్లారిటీ వస్తోందని ఏఓ అనురాధ తెలిపారు. అప్పటీ వరకు క్లారిటీ ఇవ్వలేనన్నారు. అధికారుల నిర్లక్ష్యమే వల్లే రుణమాఫీ జరగలేదని అధికారులను రైతులు నిలదీశారు. సొసైటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీపై తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సైకిల్‌ను ఢీకొట్టిన లారీ.. వ్యక్తికి గాయాలు

కాశిబుగ్గ : సైకిలిస్టును వెనక నుంచి లారీ ఢీకొట్టిన ఘటన వరంగల్ 18వ డివిజన్ లేబర్‌కాలనీ వంద ఫీట్ల రోడ్డు జంక్షన్‌లో శనివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సైకిలిస్ట్ ఎడమ కాలుపై నుంచి లారీ వెళ్లడంతో తీవ్ర గాయమైంది. స్థానికులు, బాధితుల కథనం ప్రకారం.. క్రిస్టియన్ కాలనీకి చెందిన రాపర్తి సునీల్‌కుమార్ లేబర్‌కాలనీకి వెళ్లి కటింగ్ చేయించుకుని సైకిల్‌పై ఇంటికి వస్తుండగా నర్సంపేట వైపు నుంచి వందఫీట్ల రోడ్డు మీదుగా ఏనుమాముల మార్కెట్‌వైపు వెళ్లే టీజీ 30టీ 0189 నంబర్ గల లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సునీల్‌కుమార్‌కు తీవ్ర గాయమైంది. స్థానికులు లారీ ఆపే ప్రయత్నం చేయగా లారీడ్రైవర్ పారిపోయాడు. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

కాజీపేట: 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీలో శనివారం బీజేపీ పశ్చిమ నియోజకవర్గం డివిజన్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరామ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, అర్చన, నర్సింగ్ గౌడ్, ఎండి చాంద్‌పాషా, రాజ్‌కుమార్ యాదవ్, తిరుపతి నాయక్, భగవాన్ దాస్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి : ప్రతి బూత్‌లో 200 సభ్యత్వాలు చేయించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సూచించారు. 66వ డివిజన్ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ప్రతికార్యకర్త వంద సాధారణ సభ్యత్వాలు చేయించాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు మారం తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులు స్వయం ఉపాధి పొందాలి

విద్యారణ్యపురి: విద్యార్థులు స్వయం ఉపాధి పొందాలని భవిష్యత్‌లో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజారెడ్డి కోరారు. శనివారం కేడీసీలో కామర్స్ విభాగం, ఎంట్రీ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కిల్ అండ్ ఎంట్రీ ప్రీ సీనియర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్ సౌజన్యంతో సాఫాల్ ఎంట్రీ ప్రీమియర్‌పిప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రానున్నరోజుల్లో ఉద్యోగ అవకాశాలు రావటం కష్టతరంగా మారే అవకాశాలున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించే పరిస్థితిలో లేవన్నారు. కార్యక్రమంలో విషయ నిపుణులు ఎండీ.షిఫీఉర్ రహమాన్, కళాశాల ఎంట్రీ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎస్. వినోద్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు

ఎస్‌జీపీఏటీలో చేరికలు

వరంగల్/కాశిబుగ్గ: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ (టీఏపీఆర్‌పీఏ) నుంచి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జీపీఏటీ)లో పలువురు చేరారు. గిర్మాజీపేటలోని ఎస్‌జీపీఏటీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో టీఏపీఆర్‌పీఏ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తుమ్మ వీరయ్య తన అనుచరులతో కలిసి ఎస్‌జీపీఏటీ స్టేట్ బాధ్యులు ఈ.నరసింహరెడ్డి, రామ మనోహర్, ఎస్.రాజయ్య, వీరస్వామి సమక్షంలో చేరి సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌జీపీఏటీ బాధ్యులు మాట్లాడుతూ మరికొన్ని రోజుల్లో విస్తృత సమావేశం ఏర్పాటు చేసి కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. ఎస్‌జీపీఏటీ జిల్లా అధ్యక్షుడు సుధీర్‌బాబు, నాయకులు ఎస్.సదానందం, ఎస్.రవీందర్, మొయినుద్దీన్, సమ్మారెడ్డి, కె.యాదగిరి, రఘుపతి, డేనియల్, పరశురాములు, మధుసూదన్‌రావు, వీరస్వామి పాల్గొన్నారు.